కీసరలో రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

కీసర, ఫిబ్రవరి 23: కీసరలో శ్రీ భ్రమరాంబ కేతమ్మ, మల్లికార్జునస్వామి ఆలయంలో 25 నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కీసర యాదవ సంఘం సభ్యులు తెలిపారు. 25వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు గంగ తెప్ప, దేవుని ఊరేగింపు, 26వ తేదీ సోమవారం ఉదయం 10.21 గంటలకు శ్రీ భ్రమరాంబ కేతమ్మ, శ్రీ మల్లిఖార్జునస్వామివార్ల కల్యాణం, సాయంత్రం 4 గంటలకు భోనాలు, అగ్నిగుండం, 27వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు కొండపోచమ్మ, ఎల్లమ్మకు భోనాలు నిర్వహిస్తామన్నారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామన్నారు.

ఘనంగా కల్యాణోత్సవం

ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామంలో రుక్మిణీ సత్యభామ వేణుగోపాల స్వామి కల్యాణోత్సవాన్ని శుక్రవారం భక్తులు స మక్షంలో ధర్మకర్తలు అప్పలాచార్యులు, రాంప్రసాద్, వరదరాజులు ఘనంగా ని ర్వహించారు. అనంతరం భక్తులు స్వా మివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ రవి, భక్తులు పాల్గొన్నారు.

- ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23

ప్రపంచీకరణ వైపు యువత పయనించాలి

కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న వెంకటయ్యనాయుడు

బిట్స్ ఫిలానీ క్యాంపస్ ఆవరణలో మొక్క నీరుపోస్తున్న వెంకయ్యనాయుడు

- బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో 'లాంచ్‌ప్యాడ్'పై అవగాహన కార్యక్రమం
- పాల్గొన్నమాజీ ఉప రాష్ట్రపతి, పద్మ విభూషణ్ వెంకయ్యనాయుడు

జవహర్‌నగర్, ఫిబ్రవరి 23: ప్రపంచీకరణ వైపు యువత పయనించాలని,సహజమైన పద్ధతిలో విద్యను నేర్చుకొని..సమాజానికి విలువలు పంచాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషన్ గ్రహీత వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో 'లాంచ్‌ప్యాడ్'పై శుక్రవారం ఎంటర్‌ప్రిమియర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషన్ గ్రహీత వెంకయ్యనాయుడు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ పారిశ్రామిక, వాణిజ్యం రంగంలోకి అడుగు పెట్టలనుకుంటున్న నవతరం యువత కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు మార్పునకు పునాధిగా మారాలని, కొత్త నాయకత్వం పుట్టుకొస్తేనే దేశం మరో వందేండ్లు ముందుకు సాగుతుందని, ప్రతిభ, నైపుణ్యంతోనే దేశాన్ని మార్చగలుగుతామని పేర్కొన్నారు. 1000 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ఫిలానీ క్యాంపస్ మాజీ డైరెక్టర్ సుందర్, క్యాంపస్ అధికారులు యోగేశ్వరీ, బిట్స్ ఫిలానీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం.. దమ్మాయిగూడ



రాజీవ్‌గృహకల్ప కాలనీలో పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 23: అభివృద్ధిలో ఆదర్శం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజీవ్‌గృహకల్ప కాలనీలోని 1వ వార్డులో రూ.20 లక్షలతో భవనాలకు పె యింటింగ్, 2వ వార్డు రూ.20 లక్షలు, 3వ వార్డు రూ.20 లక్షలతో చేపట్టిన భూగర్భ మురికి కాలువ పనులకు చైర్‌పర్సన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్లు నానునాయక్, సుజాత, హేమలత,కోఆప్షన్ సభ్యులు షేక్ శాదుల్లా, నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 23: ఐదేండ్ల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పల్స్‌పోలియోపై అధికారులతో చైర్మన్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3వ తేదీ నుంచి బూత్ స్థాయిలో పోలియో చుక్కలు వేయడం ప్రారంభిస్తామని, మార్చి 4 నుంచి 6 వరకు ఆశవర్కర్లు ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారని చెప్పారు.హైరిస్క్ ప్రాంతాలైన మురికి వాడలు, సంచార జాతులు, ఇటుకబట్టీలు నిర్మాణ స్థలాల్లో నివసించే పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు వేయాలని, అధికారులు అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమలో కమిషనర్ జి.రాజేందర్‌కుమార్,మేనేజర్ కే.చంద్రశేఖర్, బస్తీ దవాఖాన వైద్యులు కుమార్, సింధుజ,ఎఎన్ఎం రంగనాయకమ్మ, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

రోగులతో మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి23: ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానలో పేదలకు అందుతున్న వైద్య సేవలను ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. దవాఖానలోని రోగులతో మాట్లాడిన ఆయన వైద్యులు,సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులు,సిబ్బంది అంకితభవంతో పనిచేయాలని ఆయన సూచించారు.

ఎంసీపల్లిలో డీఎల్‌పీవో పర్యటన

జీపీ రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో స్వామి రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 23: మూడుచింతపల్లిలో డీఎల్‌పీవో స్వామి రెడ్డి శుక్రవారం పర్యటించారు. ముందుగా ఆయన గ్రామ పంచాయతీకి వెళ్లి, రికార్డులను పరిశీలించారు. పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరిత హారం నర్సరీ, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగాణాన్ని పరిశీలించారు. పంచాయతీ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

'ఉపాధి' పనులు ప్రారంభం

మేడ్చల్, ఫిబ్రవరి 23 : శామీర్‌పేట మండలం పరిధిలోని కేశవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి రోజుకు రూ.270 తగ్గకుండా పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, వాటర్‌మెన్ రాజు, కూలీలు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు హనుమంత రెడ్డి

సంత్ గాడ్గే బాబాకు ఘన నివాళి

చర్లపల్లి, ఫిబ్రవరి 23: చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ ధోబీఘాట్‌లో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి రజక సంఘం అధ్యక్షుడు చల్లా వెంకటేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు నర్సింహ, బాల్‌రాజు, శ్రీనివాస్, జంగయ్య, రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్, ఫిబ్రవరి 23: శామీర్‌పేట మండ ల పరిధిలోని కేశవరం, నాగిశెట్టిపల్లి గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు ఆలియాబాద్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ కేశవరం ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం విధించనున్నామని తెలిపారు. కేశవరం, నాగిశెట్టిపల్లి గ్రామాల్లో గృహ, వ్యవసాయ కనెక్షన్లతో పాటు జెర్సీ డైరీ, స్నేహఫామ్స్ ప్రాంతాలకు విద్యుత్ కోత అమలవుతుందన్నారు.

'అనురాగ్'లో టెక్నో కల్చరల్ ఫెస్ట్ షురూ..

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23: ఘట్‌కేసర్ మండలం వెంకటాపురంలోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ధక్ష 3.0ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్ల, డాక్టర్ విజయ్ కుమార్, అనురాగ్ పల్లా, రాజశేఖర్‌రెడ్డి, స్వప్న, బి.రవీందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

విద్యార్థులకు అభినందనలు

మేడ్చల్, ఫిబ్రవరి 23: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఈసీకి చెందిన విద్యార్థులు వీఐటీ చెన్నైలో జరిగిన పోటీల్లో విజేతగా నిలిచారు. వారిని సీఎంఆర్ ఈసీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, హెచ్‌వోడీ డాక్టర్ కేవీ రెడ్డి, పీడీ రాజేశ్ గౌడ్ అభినందించారు.

డ్రైనేజీ, నీటిసరఫరా సమస్యలు పరిష్కరిస్తా..

తిరుమలనగర్ కాలనీలో డ్రైనేజీ, నీటిసరఫరా సమస్యలపై జలమండలి అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ జే.ప్రభుదాస్

కాప్రా, ఫిబ్రవరి 23: తిరుమలనగర్‌లో డ్రైనేజీ, నీటి సరఫరా సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జే.ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం తిరుమలనగర్‌లో జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. పగిలిన డ్రైనేజీ లైన్ల మరమ్మతులతో పాటు, దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు మార్చాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా పైపులైన్లు ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ కోరారు.

కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, మేనేజర్ వేణుగోపాల్, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ కృషి

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

చర్లపల్లి, ఫిబ్రవరి 23: ఏఎస్‌రావునగర్ డివిజన్ ఏఎస్‌రావునగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనంలో లయన్స్ క్లబ్, కేసరి రిజియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్లు కృష్ణప్రసాద్, ఇన్నారెడ్డి, ప్రతినిధులు మందా సురేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణ, కృష్ణమూర్తి, డాక్టర్ లక్ష్మీమూర్తి, హరికృష్ణారెడ్డి, హేమలత,వడివేలు, కంతేటి విజయ్‌కుమార్, గడియారం రమేశ్,జోన్ చైర్‌పర్సన్స్,రిజియన్ క్లబ్ అధ్యక్షులు, సినీయర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌డీపీలతో బోధనా నైపుణ్యాలు మెరుగు

ఎఫ్‌డీపీలో అధ్యాపకులకు అవగాహన కల్పిస్తున్న నిపుణురాలు

మేడ్చల్, ఫిబ్రవరి 23: అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాలతో బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చుకునే అవకాశం ఉంటుందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి అన్నారు. కళాశాలలో మైక్రోసాఫ్ట్ అజూర్‌పై అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పరిశ్రమకు అనుగుణంగా తీర్చిదిద్దాలంటే అధ్యాపకులు విష య పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం ఎఫ్‌డీపీలు ఎంతగానో ఉపయోపడుతాయన్నా రు. కార్యక్రమంలో వివిధ సంస్థలకు చెందిన నిపుణులు పాల్గొని, పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ శోభన్, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, హెచ్‌వోడీలు, వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

మజీ కౌన్సిలర్‌కు ఎమ్మెల్యే నివాళి

మల్లాపూర్, ఫిబ్రవరి 23: మల్లాపూర్ డివిజన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ మత్తల శ్రీరాములుగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి శ్రీరాములు గౌడ్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చెత్త డంపింగ్ యార్డు ఎదుట గ్రామస్తుల ఆందోళన

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23 : పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ గ్రామంలోని గాంధీనగర్‌లో మున్సిపాలిటీ చెత్తను వేసే డపింగ్ యార్డు స్థలం గ్రామానికి చెందింది అంటూ శుక్రవారం గ్రామస్తులు డంపిగ్ యార్డు ఎదుట చెత్త వేసి ఆందోళనకు చేపట్టారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డి ఆందోళన చేస్తున్న వారిని పిలిచి నోటీసులు అందజేశారు. స్థలంపై ఏదైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని ఆయన వారికి సూచించారు.

9న భవన్స్ వివేకానంద కళాశాల వార్షికోత్సవం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 23: సైనిక్‌పురి లోని భవన్స్ వివేకానంద కళాశాల 29వ వార్షికోత్సవాలు మార్చి 9న నిర్వహిస్తున్నట్లు కళాశాల నూతన ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్‌వీఆర్‌కె. చౌదరి తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపాల్ వివరాలు వెల్లడించారు. ఈ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఢిల్లీ ప్రొఫెసర్ ఎం. జగదీశ్‌కుమార్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రిచర్చ్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్. సితారాసత్యవతి, భారతీయ విద్యా భవన్ సైనిక్‌పురి చైర్మన్ డి. ప్రభాకర్ రావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సరస్వతి, జ్యోతి మెర్వా, సంధ్యాదాస్, శివ త్రిశూల్ ఉన్నారు.

నేడు హిందుస్థాని గాత్ర వేణువాదన విభావరి

రామంతాపూర్,ఫిబ్రవరి 23: శ్రీ పండిత్ నారాయణ్ రావు పంత్ సంగీత అకాడమీ తత్వ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6.30కి కాచిగూడ భద్రుకాకాలేజీ ఆడిటోరియంలో బెంగళూరుకు చెందిన పండిట్ రాఘవేంద్ర గుడిచే హిందుస్థాని గాత్రకచేరి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ రమాకంత్ కట్టి గారిచే శాస్త్రీయ వేణువాదన కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులేనన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మరణం బాధాకరం

నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో ఎమ్మెల్యే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు



లాస్య నందిత చిత్రపటానికి పూలవేసి నివాళులర్పిస్తున్న మాజీ మేయర్ కావ్య, పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్

మేడ్చల్ కలెక్టరేట్,ఫిబ్రవరి 23: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఆకస్మిక మృతి బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నేత గండి అంజయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో ఆమె చిత్రపటానికి వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేశ్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాములు, పెంటయ్యగౌడ్, పరమేశ్, ఆంజయ్యముదిరాజ్,ఎల్లమయ్య,విజయభాస్కర్, నవీన్,నాగరాజు, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

జవహర్‌నగర్:రోడ్డుప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మరణించడం కలిచివేసిందని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు.శుక్రవారం కార్పొరేషన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లాస్య నందిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్లా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సంగీతారాజశేఖర్, కో ఆప్షన్‌స భ్యురాలు శోభా, నాయకులు మెట్టు వెంకన్న, సుధాకర్‌చారి, ప్రకాశ్, కాశీం, మహేశ్, వెంకటేశ్, శేఖర్, బాలస్వామి, సోషల్‌మీడియా కన్వీనర్ అహ్మద్‌పాషా పాల్గొన్నారు.

సమ్మక్క, సారలమ్మలకు భక్తుల పూజలు

గద్దెల వద్ద పూజలు చేసేందుకు తరలివచ్చిన భక్తులు

పూజలు చేస్తున్న కార్పొరేటర్ బన్నాల

కాప్రా, ఫిబ్రవరి23: కాప్రాడివిజన్ సాయి రాంనగర్‌లో మినీమేడారం జాతరకు ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. పోచమ్మగుడికి సమీపంలో స్థానికులు మేడారాన్ని తలపించే రీతిలో అమ్మవారి గద్దెలను ఏర్పాటు చేయగా, సమ్మక్క సారలమ్మలను గద్దెల మీదకు చేర్చి మినీమేడారం పేరుతో ప్రత్యేక పూజలు చేశారు. దూరభారంతో మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు, స్థానికులు, పరిసర కాలనీ భక్తులు తరలివచ్చి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.

పూజల అనంతరం శనివారం వన ప్రవేశం ఉంటుందని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అశోక్‌గౌడ్, శ్రీకాంత్, ప్రసాద్, సోమనాథ్, నరేందర్, ఉదయ్, మల్లారెడ్డి, వసంత పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న కార్పొరేటర్

ఉప్పల్: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను శుక్రవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెలను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీన్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కిరణ్, బాలవాణి, రామానుజం, శ్రీనివాస్ యాదవ్, రాంరెడ్డి, బాలు, చిన్న పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 23: ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో చేపట్టిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మేడ్చల్ రూరల్ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి శ్రేణులకు పిలుపు ఇచ్చారు. జిల్లాలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర సన్నాహకంగా సందర్భంగా శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. విజయ సంకల్ప యాత్ర శుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్‌బీనగర్‌లోకి ప్రవేశించిందని, ఉప్పల్ మల్కాజిగిరి మీదుగా ఈనెల 25న మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం, చీర్యాల్ నుంచి కొంపల్లికి చేరుకుంటుందని చెప్పారు. దమ్మాయిగూడ చౌరస్తాలో ఈనెల 25న మధ్యాహ్నం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నామని, విజయ సంకల్ప యాత్రలో భాగంగా రాష్ట్ర బీజేపీ అగ్రనేతలు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కలుస్తారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఉచిత క్లినిక్ ప్రారంభం

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 23: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 13వ వార్డులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హోలిస్టిక్ దవాఖాన సహకారంతో ఉచిత క్లినిక్‌ను శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ఈ క్లినిక్‌ను ప్రారంభించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, 13వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, 4వ వార్డు కౌన్సిలర్ సరస్వతి, హోలిస్టిక్ దవాఖాన అడ్వైజర్ జోనల్ చైర్మన్ వేణుగోపాల్, నాయకులు వెంకటేశ్ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యు లు మాలిని దేవి, సద్గురు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE-CUM-FAMILY COURT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUSHAIGUDA
G.W.O.P.NO. 13 of 2024
Between:
Sri Sangem Nagesh ...Petitioner
And
All Concerned. ...Respondents
To
All Concerned
Please take notice that the above O.P. filed by the Petitioner for appointing him as Guardian and Custodian of the Minor Children namely Pasham Hithesree, D/o. Pasham Surender against the Respondents and the case is posted to 04-03-2024. Anyone can interest can appear before the Honourable Court for their claim.
(BY ORDER OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE-CUM-FAMILY COURT JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT KUSHAIGUDA)
Sri P. RAVEENDER REDDY,
Advocate
H.No.2-2-1074/6, G-1,
Siri Kodanda Rama Nilayam,
St. No. 1, Bagh Amberpet,
Hyderabad- 500 013,
Cell No. 94400 52328.

CAUTION NOTICE
My client Donthi Sumanth Reddy S/o. D.Anand Reddy, R/o. 12-13705/8, Flat No. 401, Street No.11, S.S. Heights, Gokul Nagar, Tarnaka, Hyderabad, has Lost his original sale deed vide document No. 4847/2017 dated 13-07-2017, pertaining to Plot No. 533, admeasuring 300 Sq.yds and Plot No. 610 Part (North side) admeasuring 100 Sq.yds, totally admeasuring 400 Sq.yds, in Sy.Nos.277 to 285, situated at Rampally Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, while taking xerox at ECIL 'x' Roads. inspite of best efforts, my client unable to trace out the same.
Therefore, the general public is hereby informed not to enter into any transaction in respect of above mentioned property with any third person basing on the above mentioned document. My client informs that if any person/s find/s the above said document, may please hand over the same to undersigned and said person/s will be rewarded.
Sd/- T.Narsimha Reddy
Advocate
H.No. 42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad-040.Ph: 9849373312

PUBLIC NOTICE
General Public are hereby informed that my clients 1) SWAPNA NASANI W/O. PRAVEEN KUMAR NASANI, R/o. Flat no. 401, 3-5-385, OM SREE RK ENCLAVE, Vittalwadi, Narayanaguda, Hyderabad, TS is intending to purchase of the property flat No.76, consisting of G+ First floor, SRI SAI SIVA COLONY, sy.No.633 &664, Kapra Village and Kapra circle No.1, L.B.Nagar Zone, Kapra mandal, Medchal-Malkajgiri dist, Under GHMC Limits, (vide building permit No.289747/ 4832/ GHMC/2023), TS. from SRI.GANTA SRINIVAS RAO S/o. G.Radha krishna (Vendor) R/o 30-265/25/14, Geetha Nagar, Tirumalgiri, Hyderabad, T.S., for valid sale consideration amount, this is to inform the general public and all concern, if anybody having objections by persons, Financial Institutions etc. if entered into prior Agreements, Deed or Deeds with the above said person, the objection will be raised within Ten days (10 days) form the date of publish of this Notice with strict proof of documentary evidence and contact in the below said address, otherwise my client will pay the balance sale consideration and complete the Registration formalities. Whoever w